ఇంద్రకీలాద్రిపై శాకాంబరీ ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ (విజయవాడ)

శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శ్రీ అమ్మవారి శాకాంబరీ దేవి ఉత్సవములు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శాకాంబరీ దేవి ఉత్సవాలు మొదటి రోజు సందర్భంగా ఆకుకూరలు, కూరగాయలతో దేవస్థానం ప్రాంగణాన్ని, అమ్మవారిని, ఉపాలయములలోని దేవతామూర్తులను, ఉత్సవ మూర్తులను అలంకరించారు. ఈ నెల 21వ తేదీ వరకూ మూడురోజుల పాటు దేవస్థానంలో అంగరంగ వైభవముగా ఈ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు తెలిపారు. అలంకరణ నిమిత్తం పెద్ద మొత్తంలో ఆకుకూరలు, కాయగూరలను దాతలు, సందర్శకులు విరాళంగా అందజేశారని చెప్పారు. సకాలములో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు, రైతులు సుఖ- సంతోషాలతో జీవించేందుకు శాకాంబరీ దేవి ఉత్సవాలు నిర్వహించడం ఆచారంగా వస్తోందని వివరించారు. ఉత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో యాత్రికులు దర్శించుకున్నారని తెలిపారు. యాత్రికులకు కదంబం ప్రసాదాన్ని ఇఒ రామారావు పంపిణీ చేశారు.

పూర్వ జిల్లాలకు తహసీల్దార్లు

- ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఇతర జిల్లాలకు ఎన్నికల సంఘం బదిలీ చేసిన తహసిల్దార్లను తిరిగి పూర్వ జిల్లాలకు పంపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం ఈ ఉత్తర్వులు విడుదలయ్యాయి. దీంతో ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది.

పరిష్కారానికి నోచని సమస్యలు

- గంధం చంద్రుడుకు క్లాప్ డ్రైవర్ల వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో విధులు నిర్వహిస్తున్న క్లాప్ డ్రైవర్లు కనీస వేతనాలకు నోచుకోవడం లేదని, తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కె నాగభూషణ్, కె ఉమామహేశ్వరరావు, ఎస్ జ్యోతిర్మయి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి గంధం చంద్రుడును కలిసి వినతిపత్రం అందజేశారు. క్లాప్ డ్రైవర్లు కనీస వేతనాలకు నోచుకోకపోవడమే కాకుండా కాంట్రాక్టర్లు చెల్లిస్తున్న అరకొర వేతనాలు కూడా ప్రతినెలా చెల్లించడం లేదని పేర్కొన్నారు. బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రతినెలా ఐదో తేదీలోపు వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. గత 17 రోజుల సమ్మెకాలం వేతనం చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ వాటా నిధులను సకాలంలో చెల్లించాలని, ఖాతాల వివరాలు క్లాప్ డ్రైవర్లకు అందించాలని అన్నారు. చట్టబద్ధమైన వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవ్స్ జాతీయ పండగ సెలవులు అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులకు అమలవుతున్న విధంగా క్లాప్ డ్రైవర్లకూ యూనిఫామ్, చెప్పులు, సబ్బులు, నూనెలు, టవల్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

50 రోజుల్లో 34మందిపై భౌతిక దాడులు : చెవిరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఎన్నికల కౌంటింగ్ అనంతరం టిడిపి అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లో 34 మంది వైసిపి నేతలపై భౌతిక దాడులు జరిపి, ఆస్తి నష్టం కలిగించారని చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆరోపించారు. అర్ధరాత్రుల్లో ముసుగులు వేసుకొచ్చి వైసిపి నేతలు ఎక్కడుంటే అక్కడ కొట్టడం ఏంటని మండిపడ్డారు. తిరుపతిలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అధికారం చేతిలో ఉన్నా పులివర్తి నానిపై ఐదేళ్లలో ఒక్క కేసు కూడా పెట్టలేదన్నారు. నాని తన వ్యాపారాల కోసం.. మంత్రి పెద్దిరెడ్డితో, తనతో లావాదేవీలు జరిపారని తెలిపారు. నానికి రెండు క్వారీలు, 12 లారీలు ఉంటే ఒక్కరోజైనా సీజ్ చేశామా అని ప్రశ్నించారు. ఐదేళ్లపాటు పెద్దిరెడ్డి గాడ్‌ఫాదర్‌లా నిలబడ్డారన్నారు. చంద్రబాబు దగ్గర తనను విలన్‌గా చూపించి నాని పదవులు పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రజల్లో సానుభూతి కోసం నాని ఆడిన నాటకాలకు ఎస్‌పిలు, డిఎస్‌పిలు, సిఐలు అందరూ అకారణంగా సస్పెండ్ అయ్యారని, ఆయా సంఘటలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అంతమంది పోలీసులు సస్పెండ్ అయితే పోలీసు అధికారుల సంఘం ఏం చేస్తోందని ప్రశ్నించారు. నాని మాటలు నమ్మి టిడిపి కార్యకర్తలు ఎవరైనా పల్లెల్లో రాజకీయ గొడవలకు దిగితే ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

స్వామినాథన్ సిఫారసులు అమలు చేయండి

- వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలి
- ఎంపి కేశినేని శివనాథ్‌కు ఎపి రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి విజ్ఞప్తి

ప్రజాశక్తి - విజయవాడ

రైతులు పండించిన అన్ని పంటలకు స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలని కోరుతూ విజయవాడ ఎపి కేశినేని శివనాథ్ (చిన్ని)కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు నేతత్వంలో పలు రైతు సంఘాల రాష్ట్ర నేతలు శుక్రవారం ఎంపి శివనాథ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వడ్డే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలను నిలుపుదల చేయాలని, రైతులు పండించిన పంటలకు వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులపై 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధరలు నిర్ణయించాలని, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల విధానం రద్దు చేయాలని కోరారు. విద్యుత్ ప్రయివేటీకరణ చట్టం 2022 రద్దు చేయాలని, వ్యవసాయ సంబంధిత ఉపకరణాలైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, విద్యుత్, పెట్రోల్ ఉత్పత్తులు, ట్రాక్టర్లు సంబంధిత వాహనాలపై జిఎస్‌టి రద్దు చేయాలని, రైతు అనుకూలమైన భూసేకరణ చట్టం 2013 అమలు చేసేటప్పుడు ప్రతి సంవత్సరం పెరిగే భూమి ధరలను పరిగణనలోకి తీసుకుని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికులకు ఒకేసారి రుణ విముక్తి కలిగించాలని, 2020-21లో ఢిల్లీలో రైతుల ఉద్యమం సందర్భంగా చనిపోయిన 736 మంది రైతుల జ్ఞాపకార్థం స్మారక స్థూపం ఏర్పాటు చేయాలని, ఆ పోరాటంలో రైతులపై పెట్టిన కేసులను కేంద్రం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎంపి కేశినేని స్పందిస్తూ... సమన్వయ సమితి ఇచ్చిన డిమాండ్లను పార్లమెంటు దృష్టికి, కేంద్ర వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకష్ణారావు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావర ప్రసాద్, ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు, సింహాద్రి రూన్సీ, ఎం.యలమందారావు, మరీదు ప్రసాదబాబు, పి.వి.ఆంజనేయులు, కాసాని గణేష్ బాబు, చల్లపల్లి విజయ, కోగంటి కోటయ్య పాల్గొన్నారు.

ఎంపి కేశినేని శివనాథ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎపి రైతు సంఘాల సమన్వయ సమితి నేతలు

ఎన్‌డిఎ అవినీతికి పరాకాష్ట ఐఎఎస్‌ల వేలం

- రాష్ట్ర అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలో ఎన్‌డిఎ ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలుతోందని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రమైన మహారాష్ట్రలో ఐఎఎస్ అధికారుల పోస్టింగుల కోసం మంత్రులు రూ.ఐదు కోట్లతో వేలం నిర్వహించడం సిగ్గుచేటని, ఇది ఎన్‌డిఎ అవినీతికి పరాకాష్ట అని అన్నారు. శుక్రవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం వచ్చాక సామాన్యులు జీవించలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. నిరుద్యోగం, ధరల స్థిరీకరణ అంశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నుంచి ఉపాధి వెతుక్కుంటూ రోజూ వేలాదిమంది వలస పోతున్నారని అన్నారు. కుప్పం నుంచి కర్ణాటకకు వెళ్లే రైళ్లన్నీ వలస కార్మికులతో నిండుతున్నాయన్నారు. ఇప్పటివరకు పోలవరం నిర్వాసితులకు ఎంత ఖర్చు చేశారో చెప్పాలన్నారు. రాష్ట్రంలో 2004 నుంచి 2024 మధ్య కాలంలో పోలవరం ప్రాజెక్టుకు ఎన్ని వేల కోట్లు ఖర్చు చేశారు? నిర్మాణ పనులు ఎవరికి అప్పగించారనే అంశంపై జ్యుడీషియల్ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. 2019లో రూ.2.65 లక్షల కోట్ల అప్పులు వున్న రాష్ట్రంలో ఇప్పుడు రూ.14 లక్షల కోట్లకు పెరిగిందని అంటున్నారని, ఈ పెరిగిన అప్పులతో ఏపి అభివృద్ధి పనులు చేపట్టారో శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఇ శిక్షణ కేంద్రాలు

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి - అచ్యుతాపురం, ఉక్కునగరం విలేకరులు

రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఇ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు పరిశీలన జరుపుతున్నామని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో ఉన్న ఎంఎస్ఎంఇ శిక్షణా కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు ఈ సందర్భంగా కార్మికులతోనూ, ఉద్యోగులతోనూ, అక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులతోనూ సమావేశమయ్యారు. ఎంఎస్ఎంఇ శిక్షణా కేంద్రం పనితీరును సమీక్షించారు. విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా 15 ఎంఎస్ఎంఇ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో ఒకటి అచ్యుతాపురంలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆ శిక్షణా కేంద్రం పనితీరు అద్భుతంగా ఉందని కొనియాడారు. ప్రస్తుతం మూడు వేల మంది శిక్షణ పొందుతున్నారని, ఆ సంఖ్యను ఐదు వేలకు పెంచాలని చూస్తున్నామని తెలిపారు. శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు చూపుతామన్నారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా ఉక్కు నగరం పరిధిలో ఉన్న ఎపి మెడ్ టెక్ జోన్‌నూ మంత్రి శ్రీనివాస్ సందర్శించారు. అక్కడ వివిధ కంపెనీల ఆపరేషన్స్ ప్రక్రియలను పరిశీలించారు. వైద్య పరికరాల తయారీకి సంబంధించిన వివిధ కంపెనీలను సందర్శించిన ఆయన వివిధ కంపెనీల సిఇఒలతో భేటీ అయ్యారు. ఆయన వెంట విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల పరిశ్రమల శాఖల అధికారులు గణపతి, శ్రీధర్ ఉన్నారు.

అచ్యుతాపురం సెజ్‌లోని ఎంఎస్ఎంఇ శిక్షణా కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్

మా పాప మాకు కావాలి

- మంత్రులు ఫరూక్, బిసి జనార్ధన్‌ను నిలదీసిన బాలిక తల్లిదండ్రులు
- రూ.10 లక్షల పరిహారం అందజేత

ప్రజాశక్తి-పగిడ్యాల (నంద్యాల)

'మా పాప మాకు కావాలి..' అని మంత్రులు ఫరూక్, బిసి జనార్ధన్‌ను నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ఎల్లాల గ్రామంలో అత్యాచారం, హత్యకు గురైన బాలిక తల్లిదండ్రులు నిలదీశారు. 'మా బాలిక ఉందో లేదో తెలియడం లేదు. కనీసం మృతదేహమైనా అప్పజెప్పండి. దహన సంస్కారాలు చేసుకుంటాం' అని వారి ఎదుట కన్నీరు మున్నీరుగా విలపించారు. బాలిక కుటుంబసభ్యులను శుక్రవారం మంత్రులు ఫరూక్, బిసి జనార్ధన్ రెడ్డి పరామర్శించారు. రూ. పదిలక్షల పరిహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాలిక ఆచూకీ లభించకపోవడం వెనుక నిందితుల కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందన్నారు. బాధిత కుటుంబానికి నిత్యం అందుబాటులో ఉంటామని, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి ఇల్లు కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజకుమారిని మంత్రులు ఆదేశించారు. నంద్యాల ఎంపి శబరి మాట్లాడుతూ..పాప ఆచూకీ దొరికేంత వరకూ ముచ్చుమర్రి వదిలిపెట్టనని, నిందితులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్‌పి అధిరాజ్ సింగ్ రాణా, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, డిఎస్‌పి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాసంతి కేసును సిబిఐకి అప్పచెప్పాలి : సిపిఎం

గత 13 రోజుల నుంచి బాలిక ఆచూకీ లభ్యం కాలేదని, బాలిక ఆచూకీ కనిపెట్టడంలో పోలీసులు విఫలం చెందారని, ఈ కేసును సిబిఐకి అప్పజెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు ఫక్కీర్ సాహెబ్, కె. భాస్కర్ రెడ్డి, బెస్తరాజు, గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రులు ఫరూక్‌కు, బిసి జనార్ధన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తుండగా... 'మీరు చెప్తే వినాలా..మాకు అన్నీ తెలుసులే.. మీరు చెప్పాల్సిన అవసరం లేదు..' అని మంత్రి ఫరూక్ అనడంతో నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. మంత్రి జనార్ధన్ కలగజేసుకొని ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామన్నారు. బాధిత కుటుంబానికి రూ.25 లక్షలు, ఐదెకరాల భూమి, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమ్ము వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, మద్దమ్మ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బాలిక తల్లిదండ్రులకు చెక్కును అందజేస్తున్న మంత్రులు ఎస్ఎండి ఫరూక్, బిసి జనార్ధన్‌రెడ్డి

రిలయన్స్‌కు రూ.15,138 కోట్ల లాభాలు

ముంబయి : ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండ స్ట్రీస్ లిమిటెడ్ 2024 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 15,138 కోట్ల నికర లాభాలు నమోదు చేసిం ది. గతేడాది ఇదే త్రైమాసి కంలోని రూ.16,011 కోట్ల లాభాలతో పోల్చితే 5 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. కాగా.. కంపెనీ రెవెన్యూ 12 శాతం పెరిగి రూ.2.36 లక్షల కోట్లకు చేరింది. గడిచిన జూన్ త్రైమా సికంలో రిలయన్స్ జియో రెవెన్యూ 13 శాతం పెరిగి రూ.29.449 కోట్లకు చేరింది.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank

శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

దిగువసంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద ఆతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపవలసిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర.సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	అలేఖ్య సీ ఫుడ్స్ అండ్ మరీన్ లాజిస్టిక్స్ నర్సీపెన్, సూరపాటి దుర్గా మరియు ఎస్ దుర్గా దేవి/ ఎస్‌పై నం.53, కొంగవాని పాలెం రెవెన్యూ పెద్ద కొండ్రాజుపాలెం భోగాపురం విజయనగరం విశాఖపట్నం-535216/ 126805001416	విజయనగరం జిల్లా, భోగాపురం నజరు పరిధి, భోగాపురం మండలం, కొండ్రాజుపాలెం పంచాయతీ, పెదకొండ్రాజు పాలెం గ్రామం కొంగవానిపాలెం రెవెన్యూ దాఖల యొక్క ఆ భాగం సర్వే నం.53 కొలతల వివరాలు మరియు స్లాట్ ఇజ్జ బేరింగ్ మూల్యాంకన నం.107తో ఖాళీ సరిహద్దులు స్థలం సరిహద్దులు : మొత్తం ప్లాట్ ఏరియా (పూర) : తూర్పు నుండి పడమర : 49 అ.లు., ఉత్తరం-దక్షిణం : 52 అ.లు. ఆ 283.11 చ.మీ.లు. బిల్టప్ ఏరియా కొలతలు : తూర్పు నుండి పడమర : 30 అ.లు., ఉత్తరం నుండి దక్షిణం : 40 అ.లు. ఐజ 1200 చ.అ.లు. మొత్తం పరిధి : తూర్పు : సౌతలాలుక ఖాళీ ప్రదేశం (సూరపాటి ఎల్లమ్మ) ఖాళీ స్థలం, దక్షిణం : పంచాయతీ సి.సి. రోడ్డు, పడమర : సూరపాటి అమ్మోరు ఇల్లు, ఉత్తరం : సూరపాటి పెద్దనరిశమ్మ ఇల్లు. లాంఛనప్రాయ స్వాధీనత తేది : 16 జులై, 2024	March 07, 2024 Rs. 20,15,920.00/-	విజయనగరం

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది: 20 జులై, 2024
ప్రదేశం: విశాఖపట్నం మరియు విజయనగరం

అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

OMKARA ASSETS RECONSTRUCTION Pvt. Ltd.

ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

సిఐఎన్: U67100TZ2014PTC020363 రిజిస్టర్డు ఆఫీసు: 9, ఎం.పి. నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607. ఫోన్ నం.: 04212221144.
కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వైర్, 47వ అంతస్తు, ఎన్.సి.కెల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్కరి చౌక్, దాదర్ (డబ్లు), ముంబయి-400028.

(అనుబంధం-4-ఎ) (స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం కొరకు బహిరంగ ప్రకటన 9(1)రూల్ 8(6)కు నియమాలను చూడండి)

ఇ-వేలం తేది: ఆగస్టు 22, 2024

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులుకు తాకట్టుదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌లేయబడినది, ఎప్పెక్ట్, దానిని ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఎఆర్‌పిఎల్) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది. ఎప్పెక్ట్, కంపెనీల చట్టం, 1956 యొక్క నియమాల క్రింద ఒక ఇన్‌కార్పొరేటెడ్ కంపెనీ మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ)తో రిజిస్టర్డు, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద("సార్ఫాసీ యాక్ట్, 2002"), దీని సిఐఎన్ నం. యు67100టిఎన్2014పిటిసి020363 మరియు దీని రిజిస్టర్డు ఆఫీసు: 9, ఎం.పి.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరూపూర్-641607 మరియు కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వైర్, 47వ అంతస్తు, ఎన్.సి.కెల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్కరి చౌక్, దాదర్ (డబ్లు), ముంబయి-400028 వద్ద కలిగియుండి, ఓంకార ఎసెట్స్-26/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యం మేరకు తేది: 30.09.2021 నాటి ఆప్షన్ అగ్రిమెంట్ ఆధారంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద, పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిహెచ్‌ఎఫ్‌ఎల్‌గతంలో మ్గ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరుగలది) నుండి దిగువ సెక్యూరిటీస్‌తోపాటు, రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తాకట్టుదారుల పూర్తి బకాయి మొత్తాలు అన్ని హక్కులు, టైటిల్& వడ్డీని సేకరించింది. తదుపరి, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచే సెక్యూర్డ్ అసెట్స్‌ను భౌతికంగా స్వాధీనం చేసుకోబడినది మరియు దిగువ రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తాకట్టుదారుల నుండి పూర్తి బకాయి మొత్తాలను రియలైజేషనులకు పేర్కొన్న తేదిన సదరు అసెట్స్‌ను "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతాయి. రిజర్వు ధర, ధరావత్తు (ఇఎండి) మరియు ఇతర వివరాలు దిగువ పేర్కొనుట జరిగింది.

రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరణ	బకాయి మొత్తాలు రూ.లలో	డిమాండ్ నోటీసు తేదీ/ స్వాధీనతతేది	రిజర్వుధర (రూ)	ధరావత్తు (రూ)	వరీకరణ తేదీ&సమయం	పెంపుదల విలువ
1. మహ్మద్ అబ్జుల్ రెహమాన్ తండ్రి జహరుద్దిన్ మహ్మద్ (ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ/ తాకట్టుదారు), మహ్మద్ నాజియా భర్త మహ్మద్ అబ్జుల్ రెహమాన్(సహ-రుణగ్రహీత)	పద్మావతి నగర్, విజయనగరం మున్సిపాలిటీ& జిల్లా విజయనగరం-535002 వద్దగల సర్వే నం.110/3, అరుణ రెసిడెన్సీ అపార్టుమెంట్, రెండవ అంతస్తు, ఫ్లాట్ నం.ఎస్-1 గల ఆరోసి స్టైల్ రెసిడెన్షియల్ యూనిట్ మొత్తం. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఫ్లాట్ నం.108, ఉత్తరం: ఫ్లాట్ నం.99, దక్షిణం: రెసిడెన్షియల్ యూనిట్ బిల్డింగ్: 1150చ.అ.ల ఫ్లాట్ నం.110.	30.06.2024 నాటికి రూ.69,96,699/- (రూపాయాలు అరవై తొమ్మిది లక్షల తొంబై ఆరు వేల ఆరు వందల తొంబై తొమ్మిది మాత్రమే) (రూ.46,40,943/- పూర్తి బకాయి తదుపరి కాంట్రాక్చువల్ వడ్డీ& పెనల్ ఇతర చార్జీలతో. 30.06.2024 నాటికి రూ.23,55,756/-)	06-04-2022 24-06-2024	Rs. 27,00,000/-	Rs. 2,70,000/-	తేది: 18.08.2024, సమయం: మా॥ 1:00గం.ల నుండి సా॥ 4:00గం.ల	Rs. 20,000/-

ధరావత్తు చెల్లింపులు & బిడ్ ఫారం దాఖలు కొరకు చివరి తేది: తేది: 21.08.2024, సా॥ 06:00గం.లు | వేలం తేది& సమయం: తేది: 22.08.2024, సమయం: మా॥3:00గం.లు నుండి సా॥ 05:00గం.లు

అమ్మకం యొక్క వివరణ